# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 194 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 03 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 194 03-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## 'ఓరి నీ పాసుగాల' అంటూ జగన్‌పై లోకేశ్ సెటైర్లు

**పులివెందుల పర్యటనలో ఉన్న జగన్**

**జగన్ ను కలిసేందుకు పాస్ లు జారీ చేశారనే వార్త వైరల్**

**కార్యకర్తలను కలిసేందుకు పాసులు ఏందయ్యా అంటూ లోకేశ్ సెటైర్**




అమరావతి సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఓరి నీ పాసుగాల! .. అంటూ వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్

- తరువాయి 2లో..

## అమరావతి ఆకర్షణీయంగా ఉండాలి



- అరాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్ కు ఆమోదం
- కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం

అమరావతి సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు,

- తరువాయి 2లో..



## ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా...

## 7.8 శాతం వృద్ధి

# సాధించాం..

- ఆర్థిక స్వార్థంతో ప్రపంచ దేశాలు సతమతం
- భారత్ మాత్రం 7.8 శాతం జీడీపీ వృద్ధి సాధించిందన్న ప్రధాని
- భారత్‌పై ప్రపంచానికి నమ్మకం పెరిగిందన్న మోదీ
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం ఖాయమని ధీమా



ప్రపంచంలోని అనేక దేశాలు 'ఆర్థిక స్వార్థం' కారణంగా తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుంటే, భారత్ మాత్రం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మంగళవారం జరిగిన 'సెమికాన్ 2025' సదస్సులో ఆయన మాట్లాడుతూ,

- తరువాయి 2లో..



## డాలర్‌తో.. రూపాయి ధమాల్..

- చారిత్రాత్మక కనిష్ఠానికి పతనం!
- డాలర్‌తో పోలిస్తే మరింత క్షీణించిన రూపాయి
- 88.16 వద్ద సరికొత్త జీవితకాల కనిష్ఠానికి పతనం
- అమెరికా టారిఫ్‌లు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణే ప్రధాన కారణం
- గత మూడు రోజుల్లో 2.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనక్కి
- టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- రికార్డు పతనంలోనూ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది.

- తరువాయి 2లో..

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం...

**రానున్న 24 గంటల్లో మరింత బలపడే అవకాశం**

**ఒడిశా మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా పయనించే అవకాశం**

**ఉత్తరాంధ్ర జిల్లాల్లో నేడు మోస్తరు నుంచి భారీ వర్షాల అంచనా**

**సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచన**

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**



అమరావతి సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


ఆంధ్రప్రదేశ్‌కు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని

- తరువాయి 2లో..

## ఎరువుల సరఫరాపై రైతులకు

# ఆందోళన పడొద్దు

- యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు
- మార్క్‌ఫెడ్ ద్వారా 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు
- గత ఏడాదితో పోలిస్తే 91 వేల మెట్రిక్ టన్నుల అదనంగా యూరియా సరఫరా
- రసాయన ఎరువుల వినియోగంపై అన్నదాతలకు అవగాహన కల్పించాలి
- తక్కువ మొత్తంలో ఎరువులు, పురుగుమందుల వాడే రైతులకు సబ్సిడీలు
- కాఫీ తోటల తెగుళ్లపై తక్షణం చర్యలు చేపట్టాలి
- ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. డిమాండ్ కంటే అదనంగానే నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యాన పంటలు, ఎరువుల లభ్యత, మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇ-క్రాప్ ద్వారా రాష్ట్రంలో ఎంత మేర ఏ పంటలు సాగు అవుతున్నాయి. ఎరువుల వినియోగం ఎంత జరుగుతుందన్న లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 2.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయ్యిందని.. వాస్తవ డిమాండ్ కంటే అదనంగా నిల్వలు ఉన్నాయని అధికారులు వివరించారు. గతంతో పోలిస్తే ఈసారి 91 వేల మెట్రిక్ టన్నుల యూరియా

- తరువాయి 2లో..

## జన సైన్యానికి ధైర్యం పవన్



- నేడు పవన్ కల్యాణ్ పుట్టినరోజు
- సోషల్ మీడియా వేదికగా వెల్లువెత్తుతున్న విషెస్
- జనసేనానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం, మంత్రి లోకేశ్

అమరావతి సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

నేడు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన

- తరువాయి 2లో..

## ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన వైఎస్ జగన్

- నేడు మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి
- ఏపీ వ్యాప్తంగా వైఎస్ఆర్ కు నివాళు లర్పిస్తున్న నేతలు, అభిమానులు
- ఇడుపులపాయలో కుటుంబ సభ్యులు, నేతలతో కలిసి నివాళులర్పించిన వైఎస్ జగన్

కడప సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, అభిమానులు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఘనంగా నివాళు లర్పిస్తున్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో జగన్ దంపతులు, కుటుంబ సభ్యులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ అర్ధాంగి విజయమ్మ, వైఎస్ భారతి, ఇతర కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రులు నారాయణస్వామి, అంజాద్ బాషా, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే ఆకెపాటి అమర్ నాథ్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర నాథ్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, రఘురామ్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి, కోరుముట్ల శ్రీనివాసులు తదితరులు ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు.



## బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...

### కేసీఆర్ సంచలన నిర్ణయం

**కవితను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసిన బీఆర్ఎస్**

**కవిత తీరు పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉందని పేర్కొన్న బీఆర్ఎస్**

**తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడి**




హైదరాబాద్ సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రకటన విడుదల చేసింది. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌లపై కవిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శులు సోమా భరత్ కుమార్, టి. రవీందర్ రావు పేర్ల మీద

- తరువాయి 2లో..

## సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన ఘనత టీడీపీది

- నాకు డైరెక్ట్ కాంటాక్ట్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతోనే
- పులివెందుల ఎమ్మెల్యేకు దిమ్మతిరిగే విధంగా దెబ్బకొట్టింది టీడీపీ కార్యకర్తలు, కడప ప్రజలు
- పులివెందులలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే జగన్ గెలిచే ప్రసక్తే ఉండదు
- వైసీపీ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి
- కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం
- కడప జిల్లాను టీడీపీ కంచుకోటగా తీర్చిదిద్దాలి
- కొప్పర్తిలో కనీసం లక్ష మంది పనిచేసే విధంగా అభివృద్ధి చేస్తాం
- కమలాపురం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్






కమలాపురం సెప్టెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది అని, తనకు డైరెక్ట్ కాంటాక్ట్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం

- తరువాయి 2లో..

# సంపాదకీయం

## వినాశకాలే ట్రంప్ విపరీత బుద్ధి!

తాచెడ్డ కోతి వనమెల్లా చెరిచిందనే సామెత అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ విషయంలో రుజువైంది. రష్యానుంచి భారత్ చమురును భారీయెత్తున కొనుగోలు చేస్తోందనే సాకుతో యాభై శాతానికి పైగా సుంకాలు విధించిన ఈ మహానుభావుడు, అది చాలదన్నట్లు భారత్‌ను లక్ష్యంగా చేసుకోవాలంటూ ఐరోపా దేశాలకు పిలుపునివ్వడం తెంపరితనం కాక మరేమిటి? తమ మాదిరే భారత్‌పై ఆంక్షలు విధించాలన్న విజ్ఞప్తికి ఆయా దేశాలనుంచి స్పందన లేకపోవడం ట్రంప్‌కు ఒక విధంగా చెంపపెట్టే! ఆసియాలో భారత్‌తో కోరి విరోధం తెచ్చుకుంటే తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్నట్లు అవుతుందనే వాస్తవం ఐరోపా దేశాలకు తెలుసు కాబట్టే ట్రంప్ మాదిరి దూకుడుగా నిర్ణయం తీసుకోకుండా విజ్ఞతతో వ్యవహరిస్తున్నాయి.

వాస్తవానికి, రష్యానుంచి భారీయెత్తున చమురు కొనుగోలు చేస్తున్న దేశాలలో అగ్రస్థానం చైనాది. రష్యా మొత్తం క్రూడాయిల్ ఎగుమతుల్లో చైనా కొనుగోళ్లు 47 శాతానికి పైమాటే. ఈ జాబితాలో భారత్ 38 శాతంతో రెండోస్థానంలో ఉంది. ఇలా చూస్తే, చమురు కొనుగోళ్ల ద్వారా రష్యా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న దేశాలలో ప్రథమ స్థానం చైనాదే అయినా ఆ దేశంపై ఆంక్షలు విధించకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అమెరికా లెక్కలు వేరు. రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, దానిని శుద్ధి చేసి, ప్రపంచ మార్కెట్లో విక్రయిస్తోంది. ఈ చమురును కొనుగోలు చేస్తున్నవాటిలో ఐరోపా దేశాలకు కూడా ఉండటమే ట్రంప్ ముందరి కాళ్లకు బంధం వేస్తోంది. చైనాపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచ చమురు మార్కెట్ అతలాకుతలమవుతుంది. ఆ ప్రభావం ఐరోపాతో సహా అన్ని దేశాల మీదా పడుతుంది.

మరో సంగతి ఏమిటంటే, ఐరోపాకు చెందిన కొన్ని దేశాలు కూడా రష్యానుంచి చమురును కొనుగోలు చేస్తున్నాయి. మాస్కో ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కాకుండా చమురు కొనుగోళ్లకు అడ్డుకట్ట వేయాలని, ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పాడాలనే చిత్తశుద్ధి ఉంటే ఒక్క భారత్‌ను మాత్రం అదుపులో పెట్టాలనుకోవడం వల్ల ఒరిగేదేం ఉండదు. చైనాతో పోలిస్తే భారతీయ ఎగుమతుల విలువ చాలా స్వల్పం. కాబట్టి ఆంక్షలు విధించడం ద్వారా భారత్‌ను ఇట్టే దారికి తెచ్చుకోవచ్చునన్న ట్రంప్ అంచనాలు పురిట్లోనే సంధికొట్టాయి. పైపెచ్చు, ఈ వివాదం భారతదేశ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా మారింది. అదే సమయంలో భారత్‌కు చైనా స్నేహహస్తం అందించడంతో ఒక్కసారిగా దౌత్యసంబంధాలలో కొంగొత్త మార్పులు చోటు చేసుకున్నాయి. ఇప్పటికే బ్రిక్స్ సభ్యత్వ దేశాల మధ్య చివుళ్లు వేస్తున్న స్నేహబంధం ట్రంప్ పుణ్యమాని మరింత బలోపేతమైంది.

చైనా, రష్యా, భారత్ చేతులు కలపడం, తాజాగా తియాన్ జిన్ నగరంలో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు వేదికగా మోదీ, షీ జిన్‌పింగ్, పుతిన్ వాణిజ్య, దౌత్య సంబంధాల బలోపేతం విషయమై చర్చలు సాగించడం అమెరికాకు సుతరామూ ఇష్టగించదనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాలపై ట్రంప్ ఆంక్షల కొరడా ఝళిపించినాఆశ్చర్యపోనక్కరలేదు. ఇప్పటికే బ్రిక్స్ సభ్యత్వ దేశాలైన ఇండియా, బ్రెజిల్ పై చెరో 50 శాతం చొప్పున, చైనా, దక్షిణాఫ్రికాపై చెరో 30 శాతం చొప్పున సుంకాలు విధిస్తున్న అమెరికా, తియాన్ జిన్‌లో చోటు చేసుకునే పరిణామాలను బట్టి ఇతర దేశాలపైనా సుంకాలు పెంచే అవకాశం లేకపోలేదు. పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెర దించేందుకు ఏర్పడిన కూటమిగా భావిస్తున్న ట్రంప్, ఇదివరకే బ్రిక్స్ దేశాలపై అదనపు సుంకాలు విధిస్తానంటూ హెచ్చరించిన సంగతి తెలిసిందే.

తన అర్థం పర్థం లేని విధానాలతో స్నేహితులను కూడా శత్రువులను చేసుకుంటున్న ట్రంప్, జరగబోయే అనర్థాలను ఊహించలేకపోతున్నారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' అంటూ నినదించి, అమెరికన్లకు అరచేతిలో వైకుంఠం చూపించి పదవిలోకి వచ్చిన ట్రంప్, వాస్తవానికి అమెరికాను అగ్రస్థానంలో నిలబెట్టడం అటుంచి, ఆ దేశ పరువును బజారుకీడుస్తున్నారు. ట్రంప్ లోపభూయిష్టమైన విధానాల కారణంగా బ్రిక్స్ మరింత బలోపేతమైతే, అది అమెరికా అభివృద్ధికి పెనుసవాలుగా మారుతుందని ఇప్పటికే పలువురు ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాలర్‌పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ కరెన్సీని ఏర్పాటు చేసుకోవాలన్నది బ్రిక్స్ దేశాల అభిమతం. ఇప్పటివరకూ ఉప్పునిప్పులా ఉన్న చైనా, భారత్ తాజాగా చేతులు కలిపిన నేపథ్యంలో బ్రిక్స్ ఆశయం నెరవేరితే అమెరికా తాను తీసుకున్న గోతిలో తానే పడటం ఖాయం.

## 'ఓరి నీ పాసుగాల' అంటూ జగన్‌పై లోకేశ్ సెటైర్లు

సెటైర్లు వేశారు. ప్రస్తుతం జగన్ పులివెందుల పర్యటనలో ఉన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయన నివాళి అర్పించారు. మరోవైపు, పులివెందులలో జగన్ ను కలవడానికి వైసీపీ వీఐపీ పాస్ లు అందజేసింది అనే వార్త వైరల్ అయింది. దీనిపై నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఓరి నీ పాసుగాల! సినిమా ఫంక్షన్లకు వీఐపీ పాసులు విన్నాం గానీ.. సొంత నియోజకవర్గంలో సొంత పార్టీ కార్యకర్తలను కలవడానికి పాసులు ఏందయ్యా? ఎప్పుడూ వినలే.. చూడలే" అంటూ పోస్ట్ చేశారు.

## అమరావతి ఆకర్షణీయంగా ఉండాలి

సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు.

**గవర్నమెంట్ కాంప్లెక్స్ కు మౌలిక సదుపాయాలపై ఫోకస్**

అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు.

**కన్వెన్షన్ సెంటర్లకు భూములు**

రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హెూటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హెూటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచం సవాళ్లు ఎదుర్కొంటున్నా... 7.8 శాతం వృద్ధి సాధించాం

ప్రపంచం అనిశ్చితిలో ఉన్నప్పటికీ భారత్ ఆర్థికంగా బలంగా నిలబడిందని అన్నారు. భారత్ ఇప్పుడు కేవలం బ్యాకెండ్ కార్యకలాపాలకు పరిమితం కాకుండా, సెమీకండక్టర్ల రూపకల్పన, తయారీ, ప్యాకేజింగ్ వరకు పూర్తిస్థాయి సామర్థ్యం గల దేశంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ వివరించారు. "భారత్‌పై ప్రపంచానికి నమ్మకం ఉంది. అందుకే సెమీకండక్టర్ల భవిష్యత్తును ఇక్కడ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాయి" అని మోదీ అన్నారు. అమెరికా వంటి దేశాలు అనుసరిస్తున్న టారిఫ్ విధానాల వల్ల ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల షాంఘై సహకార సంస్థ (SCO) సదస్సులో కూడా సభ్య దేశాలు ఏకపక్ష ఆర్థిక ఆంక్షలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయి. ఈ సదస్సులో మోదీతో పాటు చైనా, రష్యా అధ్యక్షులు కూడా పాల్గొన్నారు. సెమీకండక్టర్ల రంగంలో వేగానికి అత్యంత ప్రాధాన్యత ఉందని, అందుకే ప్రభుత్వం 'ఫైల్ నుంచి ఫ్యాక్టరీకి' పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తోందని మోదీ తెలిపారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులన్నీ ఒకే చోట లభించేలా 'నేషనల్ సింగిల్ విండో సిస్టమ్'ను అమలు చేస్తున్నామని, దీనివల్ల పెట్టుబడిదారులకు కాగితాల భారం తగ్గిందని వివరించారు. ఈ వృద్ధి పథంలోనే భారత్ త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## డాలర్‌తో.. రూపాయి ఢమాల్..

విదేశీ పెట్టుబడులు భారీగా తరలిపోతుండటం, అమెరికా టారిఫ్‌ల ప్రభావంతో రూపాయి తీవ్ర ఒత్తిడికి గురవుతోంది. మంగళవారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి మరో 6 పైసలు బలహీనపడి 88.16 వద్ద సరికొత్త రికార్డు కనిష్ఠ స్థాయికి చేరింది. నేడు ఇంటర్‌బ్యాంక్ ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి 88.14 వద్ద ప్రారంభమై, వెంటనే 88.16 స్థాయికి పడిపోయింది. నిన్న కూడా రూపాయి 88.10 వద్ద ఆల్-టైమ్ కనిష్ఠ స్థాయిలోనే ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 88.33 అనే అత్యంత కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. అమెరికా విధిస్తున్న అధిక టారిఫ్‌లు, విదేశీ పెట్టుబడిదారులు వెనక్కి తగ్గడం వంటి అంశాలు రూపాయి పతనానికి ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. ఈ పరిణామాలపై సీఆర్ ఫారెక్స్ అడ్వైజర్స్ ఎండీ అమిత్ పబారి మాట్లాడుతూ, "అమెరికా టారిఫ్‌ల వల్ల భారత ఎగుమతుల పోటీతత్వం దెబ్బతింటోంది. దీంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు వేచిచూసే ధోరణిలో లేరు. కేవలం గత మూడు ట్రేడింగ్ సెషన్లలోనే భారత ఈక్విటీల నుంచి 2.4 బిలియన్ డాలర్లు వెనక్కి వెళ్లిపోయాయి. ఇది కరెన్సీ, ఈక్విటీ మార్కెట్లలో తీవ్ర అస్థిరతకు కారణమవుతోంది" అని వివరించారు. సోమవారం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (FII) రూ.1,429.71 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించినట్లు ఎక్స్ఛేంజ్ డేటా స్పష్టం చేస్తోంది. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తన టారిఫ్‌లను సున్నాకు తగ్గించడానికి ముందుకు వచ్చిందని, కానీ ఇప్పటికే చాలా ఆలస్యమైందని ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. భారత్ ఎక్కువగా రష్యా నుంచే చమురు, సైనిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని, అమెరికాతో చాలా తక్కువ వ్యాపారం చేస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. రూపాయి పడిపోతున్నప్పటికీ దేశీయ స్టాక్ మార్కెట్లు మాత్రం లాభాల్లో ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ 207 పాయింట్లు పెరిగి 80,571 వద్ద, నిఫ్టీ 60 పాయింట్ల లాభంతో 24,685 వద్ద కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ 0.08 శాతం పెరగ్గా, బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 68.45 డాలర్ల వద్ద ఉంది. నిపుణుల అంచనా ప్రకారం రూపాయికి 88.50 వద్ద నిరోధం, 87.50 వద్ద మద్దతు లభించే అవకాశం ఉంది.

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం...

తెలిపింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింత బలపడనుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ తదుపరి 24 గంటల్లో ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఒడిశా మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, తీరం వెంబడి గాలుల తీవ్రత కూడా పెరగవచ్చని తెలిపారు. ఈ అల్పపీడనం ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం నుంచి ఏలూరు జిల్లా వరకు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అధికారులు వెల్లడించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిసే సూచనలున్నాయి. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడవచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మత్స్యకారులకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. అదేవిధంగా, నదులు, వాగుల సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## ఎరువుల సరఫరాపై రైతులకు ఆందోళన పడొద్దు

అదనంగా వచ్చినట్టు తెలిపారు. ఇక డిఏపి 51,700 మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని.. గత ఏడాదితో పోలిస్తే 16 వేల మెట్రిక్ టన్నులు ఇది అదనమని అధికారులు సీఎంకు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు కూడా ప్రస్తుత ఏడాదిలో 2.72 లక్షల మెట్రిక్ టన్నుల మేర వచ్చిందని వివరించారు. గతంతో పోలిస్తే 1.20 లక్షల మెట్రిక్ టన్నులు ఇది అదనమని తెలియచేశారు.దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలో ఎరువుల లభ్యత ఇంతగా ఉన్నా.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని.. ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా యూరియా వినియోగం కూడా లెక్కించాలని అన్నారు.

**రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గితే సబ్సిడీలు**

రసాయన ఎరువులు, పురుగు మందుల రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు వాటి వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించిన రైతులకు రాయితీలు ఇచ్చే అంశంపై ప్రణాళికలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎవరు ఎంత వినియోగిస్తున్నారనే అంశాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వారా కూడా ఎరువుల వినియోగంపై గణాంకాలు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

**11 ఉద్యాన పంటలకు సాగు ధర దక్కా**

రాష్ట్రంలోని 11 ఉద్యాన పంటలకు సంబంధించి సాగు వ్యయానికి తగినట్టే ఆయా పంటలకు కనీస ధర వచ్చేలా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పోవడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. మరోవైపు కాఫీ తోటలకు కొత్తగా వచ్చిన బోరర్ తెగులు పై తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కొత్త తెగులు వచ్చిన కాఫీ పంట 20 ఎకరాల్లో ఉందని...దానిని తక్షణం తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. ఇతర ప్రాంతాలకు తెగులు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. అలాగే తొలగించిన పంటకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్ల పాటు ట్రాప్ లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. మరోవైపు ఉల్లి పంట మొత్తాన్ని కొనుగోలు చేయాల్సిందిగా అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ఉల్లిని స్థానికంగా కమ్యూనిటి హాళ్లను తీసుకుని ఆరబెట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఇప్పటి వరకూ హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లకు సంబంధించి రూ.54 కోట్ల రూపాయల చెల్లింపులు జరిగాయని .. మరో రూ.59 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అలాగే ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జన సైన్యానికి ధైర్యం పవన్

ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ జనసేనానికి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా బర్త్‌డే విషెస్ తెలిపారు. పవన్ కల్యాణ్ మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలని చంద్రబాబు, వెండితెరపై అభిమానులను పవర్‌స్టార్‌గా అలరించారంటూ లోకేశ్ పోస్ట్ చేశారు. "అడుగడుగునా సామాన్యుడి పక్షం.. అణువణువునా సామాజిక స్పృహ.. మాటల్లో పదును.. చేతల్లో చేవ.. జన సైన్యానికి ధైర్యం.. మాటకి కట్టుబడే తత్వం.. రాజకీయాల్లో విలువలకు పట్టం.. స్పందించే హృదయం.. అన్ని కలిస్తే పవనిజం అని నమ్మే అభిమానులు, ప్రజల దీవెనలతో నిండు నూరేళ్లూ వర్ధిల్లాలి. మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలి. పాలనలో రాష్ట్రాభివృద్ధిలో మీ సహకారం మరువలేనిది. మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు" అని చంద్రబాబు ట్వీట్ చేశారు. వెండితెరపై అభిమానులను పవర్‌స్టార్‌గా అలరించారని మంత్రి లోకేశ్ అన్నారు. జనహితమే అభిమతంగా రాజకీయాల్లో ప్రవేశించిన ఆయన పీపుల్ స్టార్‌గా ఎదిగారని ప్రశంసించారు. ప్రజల కోసం తగ్గుతారు.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు నెగ్గి తీరుతారని కొనియాడారు. ఇక, తనను సొంత సోదరుడి కంటే ఎక్కువగా అభిమానిస్తారని, అండగా నిలుస్తున్న పవన్ అన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ లోకేశ్ పోస్ట్ చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...

ప్రకటన వెలువడింది. "పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున పార్టీ అధిష్ఠానం ఈ విషయాలను తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు" అని బీఆర్ఎస్ తన ప్రకటనలో పేర్కొంది.

## సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన ఘనత టీడీపీది



బుగ్గలేటిపల్లిలో కమలాపురం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువగళంలో కార్యకర్తలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు నేరుగా చూశా. ఇవన్నీ తెలుసుకున్న తర్వాతనే బాబు సూపర్ సిక్స్ రూపొందించి సూపర్ హిట్ చేసిన ఘనత టీడీపీది. ఎత్తిన పసుపు జెండా దించకుండా టీడీపీకి కాపలా కాసిన ప్రతి కార్యకర్తకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. నాకు అంజిరెడ్డి తాత, మంజులక్క, తోట చంద్రయ్య, చెన్నుపాటి గాంధీ గారే నాకు స్ఫూర్తి.

**నాకు డైరెక్ట్ కాంటాక్ట్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతోనే**

నాకు వేరే వాళ్లతో పనిలేదు. నాకు డైరెక్ట్ కాంటాక్ట్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతోనే. అందుకే ఎన్ని పనులున్నా కార్యకర్తలతో సమావేశం అవుతున్నాను. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నా. కడప జిల్లాలో అత్యధిక సీట్లు గెలిచి చరిత్ర సృష్టించారు. దీని వెనుక కార్యకర్తల శ్రమ ఉంది. పులివెందుల ఎమ్మెల్యేకు దిమ్మతిరిగే విధంగా దెబ్బకొట్టింది టీడీపీ కార్యకర్తలు, కడప ప్రజలు. ఆ దెబ్బ అహంకారానికి వ్యతిరేకం, కుటుంబ పాలనకు వ్యతిరేకం. మాధవీ రెడ్డి గారు భారీ మెజార్టీతో గెలిచారు. ఎమ్మెల్యే చైతన్య రెడ్డి బాగా కష్టపడ్డారు. పెద్దాయన కూడా కష్టపడ్డారు. కార్యకర్తలు అహర్నిశలు కష్టపడ్డారు. వైసీపీ నేతలు మహిళలను అవమానించారు. మా అమ్మగారిని కూడా అవమానించారు. అయినా తగ్గేదేలే అని చెప్పా.

**పులివెందులలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే జగన్ గెలిచే ప్రసక్తే ఉండదు**

అహర్నిశలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకోవాలి. ప్రజలతో మమేకం కావాలి. ఇప్పటి నుంచే కష్టపడాలి. కార్యకర్తలు, నేతలు అలక వీడాలి. సమస్యలు ఏమైనా ఉంటే మనమే చర్చించుకుని పరిష్కరించుకోవాలి. పులివెందుల ఎమ్మెల్యేకు చాలా రోజుల తర్వాత ప్రజలు గుర్తుకువచ్చారు. చంద్రబాబు బయటకు రావాలంటే గేట్లకు తాళ్లు కట్టారు. సొంత కార్యకర్తలను పొట్టనపెట్టుకున్న వ్యక్తి జగన్ రెడ్డి. జడ్పీటీసీ ఎన్నికల్లో డిపాజిట్ రాని పరిస్థితి. పులివెందులలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే, అందరూ కష్టపడితే జగన్ అనే వ్యక్తి గెలిచే ప్రసక్తే ఉండదు. జగన్ ఇప్పుడు బయటకు వస్తున్నారు. ఉల్లికి మద్దతు ధర కోసం చంద్రబాబు గారు క్వింటాలుకు రూ.1200 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని మొన్ననే చెప్పారు. జగన్ రెడ్డికి ఇప్పుడు గుర్తుకువచ్చింది. ఉల్లిగడ్డకు, ఆలుగడ్డకు తేడా తెలియని వ్యక్తి జగన్ రెడ్డి. హెరిటేజ్ స్టోర్ లు విక్రయించి ఎనిమిదేళ్లు అవుతుంది. ఈ విషయం కూడా తెలియదు.

**కొప్పర్తిలో కనీసం లక్ష మంది పనిచేసే విధంగా అభివృద్ధి చేస్తాం**

పెన్షన్ ను రూ.200 నుంచి రూ.2వేలు, 3వేలను ఒకే సంతకంతో నాలుగు వేలు చేసింది టీడీపీ. దివ్యాంగులకు పెన్షన్ రూ.6వేలు చేశాం. ఏడాదికి 72వేలు చెల్లిస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.15వేలు చెల్లిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి పథకాలను అమలుచేస్తున్నాం. ఇచ్చిన హామీలను నెరవేర్చాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. కొప్పర్తిలో నేడు రెండు కంపెనీలు ప్రారంభించాం. కొప్పర్తిలో కనీసం లక్ష మంది పనిచేసే విధంగా అభివృద్ధి చేసి కంపెనీలు తీసుకువస్తాం. రైతులు పిల్లల భవిష్యత్ కోసం భూములు ఇచ్చారు. ఎలక్ట్రానిక్స్, ఇతర సంస్థలను తీసుకువచ్చే బాధ్యత మేం తీసుకుంటాం. పక్కనే కడప ఎయిర్ పోర్ట్, ఇతర మౌలిక సౌకర్యాలు ఉన్నాయి. ఇంత అద్భుతమైన ఇండస్ట్రియల్ పార్క్ దేశంలో ఎక్కడా లేదు. అందుకే పెట్టుబడులు తీసుకువచ్చే బాధ్యత నేను తీసుకుంటా.

**వైసీపీ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి**

సంక్షేమం, అభివృద్ధితో పాటు రాజకీయం కూడా చేయాలి. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్టే వ్యవహరించాలి. ప్రతిపక్షం దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలి. సొంత బాబాయిని చంపి నెపం చంద్రబాబు గారిపై వేశారు. సొంత చెల్లి సునీత న్యాయం కోసం పోరాడే పరిస్థితి. ఆస్తి కోసం సొంత చెల్లిని మెడపట్టి బయటకు గెంటేశారు. ఇవన్నీ మనం మాట్లాడాలి. మనం ఏనాడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించలేదు. ఫ్యాక్షన్ ను ఏనాడూ టీడీపీ ప్రోత్సహించలేదు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం చేసే కుట్రలకు పాల్పడుతున్నారు. పెట్టుబడులను అడ్డుకునేందుకు సింగపూర్ కు కుట్రపూరితంగా మెయిల్స్ పంపారు. ఏ ఆశయంతో ప్రజలను మనల్ని గెలిపించారో దానిని నెరవేర్చాలి.

**కడప జిల్లాను టీడీపీ కంచుకోటగా తీర్చిదిద్దాలి**

కార్యకర్తలు, నేతలు అహంకారం వీడాలి. కలిసికట్టుగా పనిచేయాలి. కడప జిల్లాను టీడీపీ కంచుకోటగా తీర్చిదిద్దాలి. కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం. రెడ్ బుక్ తన పని తాను చేస్తోంది. నేను ఏదీ మర్చిపోలేదు. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్యను చంపింది మర్చిపోతానా? చంద్రబాబు గారిని 53 రోజులు అక్రమంగా జైలులో బంధిస్తే కొడుకుగా నేను మర్చిపోతానా? తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని చెప్పారు.

# ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు.. చంద్రబాబు కాదు..

## -టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్ బాబు



**అమలాపురం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

వైసీపీ అరాచక పాలన, కూటమి ప్రభుత్వ అభివృద్ధి- సంక్షేమ పాలనపై అసెంబ్లీ వేదికగా చర్చకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సవాల్ విసిరితే సజ్జల రామకృష్ణరెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు మండిపడ్డారు. చంద్రబాబు సవాల్ పై స్పందించడానికి నువ్వేమైనా ఎమ్మెల్యేవా? ఎమ్మెల్సీవా అని సజ్జలను ప్రశ్నించారు. మంగళవారం నాడు అమలాపురంలో సతీష్ బాబు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని సజ్జల పేర్కొనడాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు కానీ చంద్రబాబు కాదని, వైసీపీకి ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతుంటే ప్రజలు అసహ్యంగా చూస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ దుష్పరిపాలనకు ప్రజలు 11 సీట్లిచ్చారు.. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా ఎలా వస్తుంది? అని ప్రశ్నించారు. విపక్షంగాను వైసీపీ విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా దాటేనని ఆయన వ్యాఖ్యానించారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలో డిపాజిట్ గల్లంతు.. ఒంటిమిట్ట జడ్పీటీసీలో ఘోర పరాజయంతో వైసీపీ నేతలకు మతి భ్రమించిందని ఎద్దేవా చేశారు. వైసీపీ ఐదేళ్ల అరాచక పాలన.. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని చంద్రబాబు సవాల్ విసిరితే జగన్ స్పందించాలి కానీ సజ్జలకు పనేమిటి? అని సతీష్ బాబు నిలదీశారు.సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అని ప్రజలు ముక్త కంఠంతో చెబుతుంటే సూపర్ సిక్స్ హామీలపై కూటమిని ప్రశ్నిస్తామని సజ్జల ప్రకటించడం అవివేకం అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు కూడా ఇవ్వలేకపోయారని, ఇప్పుడు ఉద్యోగుల పక్షాన పోరాడతామని సజ్జల ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించలేని దద్దమ్మలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడిని విమర్శించే అర్హత ఎక్కడిది? అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో శాసనసభను కౌరవ సభగా మార్చిన వైసీపీ ఇప్పుడు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడుపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. త్వరలో భూస్థాపితం అయ్యే పార్టీకి సజ్జల ఒక్కడే మిగిలాడని హేళన చేశారు. జగన్ కు దమ్ముంటే చంద్రబాబు సవాల్ పై స్పందించాలని సతీష్ బాబు డిమాండ్ చేశారు.

# ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానికగాంధీ బొమ్మ సెంటర్లో ఆయన విగ్రహానికి వైసీపీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ వై ఎస్ ముఖ్యమంత్రి గా తన పాలనలో స్వర్ణయగం నడిపించారని, పోలవరంప్రాజెక్ట్, రైతు రుణమాఫీ, పేదవాడి ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ,, 108 అంబులెన్స్ సర్వీసు, పేద, మధ్యతరగతి విద్యార్థుల కొరకు ఫీజు రీయింబర్స్మెంట్, మరెన్నో పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి,,మండల వైసీపీ యూత్ ప్రెసిడెంట్ కొసరాజు, మండల పార్టీకోఆర్డినేటర్ కనిగిరి దుర్గాప్రసాద్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం జన సైనికులు, కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేకంగా పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులతో కలిసి ఆనందం పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజల ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ మార్గదర్శకం మనందరికీ శక్తి, స్ఫూర్తిని ఇస్తాయి. ప్రజాసేవే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. స్మార్ట్ కార్డులు ద్వారా ప్రజలకు పారదర్శకంగా, సులభంగా, వేగంగా రేషన్ సరఫరా అందుతుందని రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని స్మార్ట్ కార్డులు లబ్ధిదారుల సమస్యలను తగ్గిస్తాయని, అవకతవకలకు అవకాశం ఉండదని ప్రతి ఇంటికీ రేషన్ సరఫరా నాణ్యతతో చేరేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మండల కేంద్రంలో పేద ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్ నిర్మాణానికి పోలవరం ఎమ్మెల్యే చ బాలరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "పేద ప్రజలు ఆకలితో ఉండకుండా, తక్కువ ధరకే శుభ్రమైన ఆహారం అందించడమే అన్న క్యాంటీన్ లక్ష్యం. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన భోజనం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ మండల కేంద్రంలో క్యాంటీన్ ఏర్పడటం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, నాలి శ్రీను పద్దం వెంకటకృష్ణ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



**నాయుడుపేట, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేకరి):**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం నాయుడుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్మెంట్,108 వంటి ప్రజా ప్రయోజన పథకాలను ప్రవేశపెట్టిన వైయస్సార్ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని సంజీవయ్య అన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి కీర్తి గడించారని కొనియాడారు.ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా లేక సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై గళం విప్పుతున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ కేసులకు భయపడేది లేదని,ప్రజల పక్షాన వైసిపి పోరాటం కొనసాగిస్తుందని కిలివేటి సంజీవయ్య తెలియజేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి,నాయుడుపేట మాజీ ఏఎంసి ఛైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట ఎంపీపీ కురుకుండ ధనలక్ష్మి,మున్సిపల్ చైర్ పర్సన్ కట్టకం దీపిక, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి,నియోజకవర్గ వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, నియోజకవర్గ మైనారిటీ సెల్ విభాగం అధ్యక్షులు షేక్ షబ్బీర్,మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి,దువ్వూరు లక్ష్మీ నారాయణ రెడ్డి,పాలేటి నాగార్జున,కావేరి పాకం అశోక్ కుమార్,చదలవాడ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, గందవల్లి సిద్దయ్య, షేక్ రహంతుల్లా, పేర్నాటి రాహుల్, ముత్యాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశంలో మహిళ మృతి

## -స్వగ్రామానికి మృతదేహం తరలింపు



**అంబాజీపేట, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

ఉపాధి కోసం బెహరాన్ దేశం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన కాగిత అర్జమ్మ అనే మహిళ 10 సంవత్సరాలు గా అక్కడే పని చేస్తూ ఉంది. అయితే గత నెల 14 వ తేదీన అనారోగ్యం తో మరణించింది. ఆమె మృత దేహాన్ని స్వగ్రామ%శీ% తీసుకుని వచ్చేందుకు 3 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులకు తెలియడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితి లో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలబడింది. ఆంధ్ర ప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సంస్థ కృషి తో నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ మరియు ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సంస్థ సంయుక్తంగా కలసి అన్ని ఖర్చులు భరించి మృత దేహాన్ని ఇంటి వద్దకు అప్పగించి మానవత్వాన్ని చాటుకుంది. దీని కోసం విశేష కృషి చేసిన సంస్థ సభ్యులు నల్లి రవి శంకర్, కొల్లు సరోజిని, గంజి వెంకట లక్ష్మి వీరికి మరియు ఈ సంస్థ ద్వారా నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఎ పి ఎన్ ఆర్ టి ఎస్ సంస్థ ద్వారా సాయం అందించుట లో ఎంతో కృషి చేసిన రెడ్ క్రాస్ జీవిత కాల సభ్యులు ఒరిగిట బాల రాజు గ్రామ సర్పంచ్ జల్లి బాల రాజు, వైస్ సర్పంచ్ వీరా రవి, ఎంపీటీసీ వడలి కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ లు నూకపెయ్యి చిన్న, కాంద్రేగుల గోపి, అందే మూర్తి, వీవర్స్ నాయకులు ఎల్ భాస్కర్ రావు, కత్తుల బాల రాజు, కత్తుల బాల స్వామి, పుల్లేటికుర్రు ఎస్సీ యూనియన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆ కుటుంబానికి సానుభూ

# పీడియాట్రిక్ న్యూట్రిషన్ ఉత్తీర్ణత పత్రాన్ని అందుకున్న డాక్టర్ గుణశేఖర్



**పోలవరం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఏలూరు జిల్లా పోలవరంలో సామూహిక ఆరోగ్య కేంద్రంలో చిన్నపిల్లల వైద్యులుగా ప్రఖ్యాత గాంచిన డాక్టర్ గుణశేఖర్ అమెరికన్ యూనివర్సిటీ నుంచి (పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ పీడియాట్రిక్ న్యూట్రిషన్) ఉత్తీర్ణత పత్రాన్ని పొందడం పై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ చిన్నపిల్లల్లో మొదటి ఆరు నెలలు ఎంతో ప్రత్యేకమైనవన, ఈ ఆరు నెలలు కూడా తల్లిపాలను చిన్నపిల్లలకు అందించాలని మరియు గణ ఆహార పదార్థాలు, కూరగాయలు, ధాన్యాలు, లీన్ ప్రోటీన్లతో కూడిన ఆహారం అందించాలని అంతేకాకుండా నవజాత శిశువులు, చిన్నపిల్లలు, యుక్త వయసు వారిలో పోషకాహార%శీ% ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. చిన్న పిల్లలకు ఆహార విషయంలో న్యూట్రిషన్ అనేది ప్రధానమని ఈ ప్రధానమైన న్యూట్రిషన్ పై అమెరికాకు దేశానికి చెందిన బోస్టన్ విశ్వవిద్యాలయం వారు ఆన్లైన్ ద్వారా పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్ష నందు డాక్టర్ గుణశేఖర్ ఉత్తీర్ణత సాధించి ఆన్లైన్ ద్వారా ఉత్తీర్ణత పత్రాన్ని సోమవారం అందుకున్నారు. అదేవిధంగా గతంలో కూడా పోలవరం పరిసర ప్రాంతాల్లో ఉత్తమ చిన్న పిల్లల వైద్యులుగా వైద్య సేవలు అందించారు అందుకుగాను ప్రభుత్వం వారు గుర్తించి ఉత్తమ చిన్నపిల్లల వైద్య నిపుణులు అవార్డును కూడా అందించారు.ఈ సందర్భంగా మండలానికి చెందిన అభిషా చిన్నపిల్లల ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డి.సత్యవతి మాట్లాడుతూ అమెరికా దేశానికి చెందిన విద్యాలయం నుంచి ఉత్తీర్ణత పత్రం పొందడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఇంకా భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా రాజమండ్రి ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు మెగ్నా హాస్పటల్ వినయ్ మెహతా,మహావీర్ హాస్పిటల్ డాక్టర్ ఎండూరి రామకృష్ణ, డాక్టర్ సాయి ప్రవీణ్ రెడ్డి,డాక్టర్ అశోక్,డాక్టర్ వెంకటేష్,డాక్టర్ ప్రశాంత్,మేనేజర్ శ్యామ్ తో కలిసి డాక్టర్ గుణశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అభిష హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో శరవేగంగా నగర అభివృద్ధి

## -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 2 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు అంచనాలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్ నందు ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డివిజన్ల వారీగా ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో నగరంలో అక్షరాల రూ. 250 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. వీటిలో రూ. 148 కోట్ల పనులు పూర్తి కాగా.. మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నాయన్నారు. అధిక వర్షాల కారణంగా నగరంలో 567 చోట్ల గుంతలు ఏర్పినట్లు గుర్తించగా.. వీటిని పూడ్చేందుకు రూ. కోటి 20 లక్షలతో టెండర్లు పిలిచినట్లు వెల్లడించారు. వర్షాలు తగ్గిన తర్వాత మూడవ వారంలో పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రజల కనీస అవసరాలైన రోడ్లు, డ్రెయిన్లు, పార్కులపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ పనులను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయగా.. కూటమి వచ్చాక ఎంపీ పురంధేశ్వరి గారితో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. రూ. 2 కోట్ల నిధులతో ఫ్లైఓవర్ కు ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ఈనెల 15 కల్లా టెండర్ ప్రక్రియ పూర్తిచేసి, నెలాఖరుకి పనులు పూర్తి చేస్తామన్నారు. గాదాలమ్మ నగర్లో హైవేను ఆనుకుని రోడ్డు నిర్మాణానికి నిధులు ఇప్పటికే మంజూరు కాగా.. విస్తరణ పనులు పురోగతిలో ఉన్నట్లు చెప్పారు. పైపులైన్ల పనులు సైతం నగరంలో శరవేగంగా జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రత్నంపేట నుంచి మునిసిపల్ కాలనీ వరకు., టౌన్ హాల్ రోడ్డు ఇలా ప్రజల అవసరాలను బట్టి నూతన పైపులైన్లను వేస్తునట్లు పేర్కొన్నారు. అలాగే నందం గణిరాజు, సురుచి, తాడితోట జంక్షన్ సహా నగరంలోని అన్ని జంక్షన్ లను అభివృద్ధి పరుస్తున్నట్లు వెల్లడించారు. హ్యాపీ స్ట్రీట్ కప్ అండ్ సాసర్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా.. బస్సులు సైతం సులభంగా ప్రయాణించేలా జంక్షన్ ను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. మరోవైపు ఇందిరానగర్ పార్కులో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కోటిలింగాల పేటలో రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించిన పంపింగ్ స్టేషన్ కు ఎలక్ట్రిసిటీ కనెక్షన్ ఇవ్వవలసిందిగా ఆదేశించారు. కూటమి నాయకులు, అధికారుల సమన్వయంతో నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. సమావేశంలో నాయకులు కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, నక్కా చిట్టిబాబు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రవి, కంటిపూడి శ్రీనివాస్, కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ, అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఈఈలు మాధవి, మదర్సా అలీ ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**ఎటపాక, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

చోడవరం గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్సీ అనంత బాబు, నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ల సూచనల మేరకు గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల నాయకులు అందరూ కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైఎస్ఆర్సిపి మండల నాయకులు ఆకుల వెంకట రామారావు ( పెద్దోడు) మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలపాలిటీ పెన్నిధి పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, రైతులకు ఉచిత కరెంటు బ్యాంకర్ల ద్వారా ఉచిత రుణాలు అందించినటువంటి ఏకైక మహా వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమం అనే పదానికి పూర్తి అర్థాన్ని తెలియజేయడమే కాకుండా పూర్తి సంక్షేమాన్ని అభివృద్ధిని అందజేసిన మహా నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది రాజశేఖర్ రెడ్డి మాత్రమే అని తెలిపారు. ఆయన పులివెందుల నుంచి పోటీ చేసి ఆరుసార్లు శాసనసభ సభ్యులుగా కడప నియోజకవర్గం నుంచి పోటీ చేసి నాలుగు సార్లు పార్లమెంటు సభ్యునిగా అడుగు పెట్టడం జరిగిందని అన్నారు. రెండుసార్లు పిసిసి అధ్యక్షుడిగా పని చేశారని అంతేకాకుండా 1980 నుంచి 83 వరకు గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్యశాఖ, విద్యాశాఖ మొదలైన కీలక మంత్రి పదవులు కూడా చేపట్టడం జరిగిందన్నారు. తండ్రికి తగ్గ తనయుడైనటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా 13% ఉన్న పేదరికాన్ని 4% కి తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కిందని తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా పేదలకు నేరుగా డి బి టి రూపంలో నేరుగా వారు ఖాతాలో వేసిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ రాష్ట్ర నాయకులు కురినాల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు , జడ్పిటిసి ఉబ్బా సుష్మిత, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, స్థానిక సర్పంచ్ పోడియం నాగమణి, కురినాల వెంకటేశ్వర్లు, దాసరి నరేష్,శీలం నాగేశ్వరరావు,బుద్ధ ఆదినారాయణ, బొర్రా రాంబాబు, ఎనమోలు రమేష్, ఘంటసాల రవి, గజ్జల శ్రీనివాస్, బత్తుల మహేష్, దేగల సురేష్,చల్లమని, మారాసు నాగేశ్వరరావు, కురుసం కృష్ణ తెల్లం శ్రీనివాసరావు కురుసం రాజశేఖర్, తెల్లం నవీన్ బాబు, సోయం రాంబాబు, మేడిపల్లి శ్రీను, సంపతి రామారావు, పేరాల మోహన్, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## వైసీపీ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి



**పోలవరం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేకరి):** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం దివంగత మహానేత డాక్టర్. వైయస్‌రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు యువకులు మహిళలు ఆయనకు నివాళులు అర్పించారు.మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ ముగ్గ మురళీకృష్ణ మాట్లాడుతూ రైతు బాంధవుడు బడుగు బలహీన ఆశజ్యోతి మహానేత డాక్టర్. వైయస్ రాజశేఖర రెడ్డి మనకు దూరమై పోయి 16 ఏళ్లు గడిచాయి.ప్రజల బాగు కోసం ప్రతి క్షణం పరితపించిన నాయకుడు వైయస్ ఆర్ అని ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలతో బడుగు బలహీన వర్గాల్లోని ప్రతి కుటుంబమూ లబ్ధి పొందాయని రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఆ మహానేత వైయస్ ఆర్ ఎందరికో పునర్జన్మ ఇచ్చారు. ఆ మహా మనీషి శ్రీకారం చుట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి వ్యక్తి ఆయనను నిత్యం స్మరించుకుంటూనే ఉంటారు.ఉచిత విద్యుత్ మొదలు జలయజ్ఞం వరకూ నిరంతరం రైతుల కోసం తపిస్తూ...దండగన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఘనత ఆయనదే.పరిపాలనలో మానవత్వాన్ని జోడించి నవయుగగానికి నాంది పలికిన మహానేత వైయస్ రాజశేఖర రెడ్డి అన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలవరం మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బుగ్గ మురళి, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జడ్పిటిసి కలుంకుమారి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా అరకు పార్లమెంట్ కమిటీ భేటీలో ఎమ్మెల్యే శిరీషా దేవి



**ఎటపాక, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** తెదేపా పార్టీలో కష్ట పడ్డ ప్రతీ కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీషదేవి అన్నారు.విశాఖపట్నం తెదేపా పార్టీ కార్యాలయంలో అరకు పార్లమెంట్ కమిటీ నియామకం, అనుబంధ కమిటీల పరిశీలన కార్యక్రమం అరకు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, జీసీసీ చైర్మన్ కె. శ్రావణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అరకు పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల నుండి ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని కమిటీల్లో కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ కమిటీ మంత్రి సంధ్యారాణి, ఎస్. దొన్నుదొర, పడాల భూదేవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు



**చింతలపూడి, సెప్టెంబర్ 2(తెలుగురాష్ట్రం విలేఖరి):** గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేచర్ల వద్ద రైతులు రోడ్డెక్కారు. భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడం దారుణమని విమర్శించారు. రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గాలు లేక, తమ పంటలు తెచ్చుకునే అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల అండర్ పాస్ లు తగినంత ఎత్తు, వెడల్పు తో నిర్మాణం చేయకపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వలన ప్రతి గ్రామం పరిధిలో సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ అధికారులు, భూ సేకరణ అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల వారీగా రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలన్నారు గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.పాండురంగారావు, సిఐటియు జిల్లా నాయకులు ఆర్.వీ.ఎస్ నారాయణ తదితరులు మాట్లాడుతూ రేచర్ల ఎగ్జిట్ వద్ద రైతులు తమ పొలాలకు వెళ్లే మార్గం లేదన్నారు. సర్వీస్ రోడ్ ఏర్పాటు చేస్తామని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. భూసేకరణలో రైతులకు అన్యాయం జరిగిందన్నారు. రేచర్ల నుండి లింగగూడెం వరకు ఉన్న అన్ని గ్రామాల పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే వలన అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు కొనకళ్ళ రాఘవరావు, ఉప్పల శ్రీనివాసరావు, ఆది జగన్, ఆది ధర్మారావు, కెక్కిరాల ఉపేంద్ర, బులుసు సతీష్,హరికృష్ణ, చీకటి సర్వేశ్వరరావు,పర్వతనేని మురళీ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలు పరిశీలించిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్, అధికారులు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేసిన వినతి పత్రం మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ అధికారులు, కేఎంవీఎల్ రోడ్డు నిర్మాణ సంస్థ మేనేజర్ తదితరులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం వలన రైతులకు,ప్రజలకు వస్తున్న సమస్యలను పరిశీలించారు. రైతులు సమస్యలు ఏకరువు పెట్టారు. మా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారంటూ నిలదీశారు. ఈలోపుగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అక్కడకు చేరుకొని రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. వినతి పత్రాలు అందజేశారు.

## వరద బాధితులను ఆదుకోండి తహసీల్దార్ కు వినతి పత్రం



**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 2(తెలుగురాష్ట్రం విలేకరి):** శబరి, గోదావరి వరదల కారణంగా ఉపాధి కోల్పోయామని రేఖపల్లి ఎస్సీ కాలనీ హ్యాబిటేషన్కు సంబంధించిన గ్రామస్థులు మంగళ వారం తహసిల్దార్ సరస్వతి కి వినతిపత్రం అందజేశారు. వరదలు సంభవించి నెల రోజుల అవుతుందని ఇప్పటికి కూలిపని లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎస్సీ కాలనీకి మూడు వైపుల నీరు వచ్చిందని వరద సహాయక సరుకులు, డబ్బులు అందజేయాలని ప్రభుత్వం వరద పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు. గోలి సత్తిబాబు,చీమల మోహన్ రావు,బిళ్ళ నాగేష్,సూదిపాక ముత్తయ్య,మేడిపల్లి లక్ష్మణ్, కోట్ల సాయిబాబు,పెదపెట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనని పుట్టినరోజు వేడుకలు



**కూనవరం, సెప్టెంబర్2 (తెలుగురాష్ట్రం విలేకరి):** జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు సందర్భంగా కూనవరం వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు మాట్లాడుతూ నీతి నిజాయితీకి, సేవా గుణానికి,రాష్ట్ర అభివృద్ధికి తను తీసుకున్న బాధ్యతలకు జీవం పోస్తూ ఆంధ్రప్రదేశ్లో ప్రత్యేకమైన మార్క్ చూపిస్తూ దేశ రాజకీయాల్లో చక్రం తిప్పే స్థాయికి నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమం సుమారు 200 మందితో ర్యాలీగా టేకులబోరు గ్రామం నుండి కూనవరం వరకు పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ భూభాగంలో కళ్యాణ్ చొరవతో మారుమూల గ్రామాలకు కూడా బీటీ రోడ్లు వేయించబడి డోలిమోతలు తగ్గి ఈ ప్రాంత ఆదివాసుల్లో వెలుగు నింపారని కొనియాడారు. పార్టీ ప్రారంభించిన మొదటి నుండి నేటి వరకు పదవి ఉన్నా లేకపోయినా పార్టీ కార్యకర్తలను వదిలిపెట్టకుండా తనని నమ్మి వచ్చినా కార్యకర్తలకు వెన్నదన్నుగా ఉంటూ ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సోడి ముత్తయ్య, పాయం పిచ్చిరెడ్డి, గండికోట పండు, యాలం శ్రీకాంత్, మేకల కిరణ్, కుంజా విజయ్, శ్యామల, లింగరావు, వీర మహిళలు కుమారి, సోడే లాలమ్మ, ముచ్చిక బుచ్చమ్మ, టీడీపీ నాయకులు చెలికని ఉమా, ఎచ్చు రవి, రాము, కణితి రవి, తొష్టి సాగర్, బొడ్డు బద్రి, సరియం రాజ్ కుమార్, కన్నారావు, జన సైనికులు వీర మహిళలు కూటమి వారు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ కు నివాళులు



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయ రాజు, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి జెట్టి గురునాథ్ రావు పాల్గొన్నారు. మైసన్నగూడెం గ్రామ శివారు నందు వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి కుక్కల ధర్మరాజు, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర, గురజాల పార్థసారథి, మల్నిడి బాబి, పిపిఎన్ చంద్రరావు, అయినాల రమణమూర్తి, మైసన్నగూడెం గ్రామ అధ్యక్షులు జుత్తుగా ప్రసాద్, కుర్రు సుబ్బారావు, వామిశెట్టి నాగేశ్వరరావు,వామిశెట్టి మల్లేశ్వరరావు, కుర్రు రవికుమార్, టపా సూరిబాబు, పిల్లి రామకృష్ణ, చీమల మురళి, శ్రీకాంత్ కుర్రు సాయిరాం, ఉండ్రాజవరపు రాంబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## ఆదివాసీలకు రోడ్లు,రవాణా సౌకర్యాలు లేక అవస్థలు



**కూనవరం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పేగ పంచాయతీ పరిధిలోగల కల్లిగుండ, పుంగుట్ట గ్రామాలు పడుతున్న కష్టాలు ఇంత అంత కాదు. వర్షాకాలంలో ఆస్పత్రులకు, నిత్యవసర సరుకుల కోసం చంద్రవంక వాగు దాటాల్సిందే. ఈ వర్షాల సమయంలో రోగులను హాస్పత్రులకు తీసుకెళ్లడానికి వేరే మార్గమేమీ లేవు. వరదలు ఎక్కువైతే దేవుడు మీద భారం పెట్టి ఉండాల్సిన పరిస్థితులు ఈ రెండు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఆదివాసీలపై చిత్తశుద్ధి ఉంటే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గోండ్వానా సాంస్కృతిక అధ్యయన కేంద్రం గోటుల్ కో ఆర్డినేటర్ శ్రీను సోడే డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం జాతీయ జెండా గర్వంగా ఎగురవేసి స్వాతంత్రం వచ్చింది అని మాట్లాడుతున్నాం. కానీ మా ఆదివాసీలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు రోడ్డు, విద్య , వైద్యం అందక ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కల్లిగుండ గ్రామానికి చెందిన యువకుడు కుంజా సతీష్ జ్వరం వచ్చి అత్యవసర పరిస్థితిలో వెంటనే ఆస్పత్రికి తీసుకు వెళ్ళడానికి చంద్రవంక వాగు దాటలేక మరొక రోజు ఆగి ఆస్పత్రికి చేర్చడంతో మరణించాడు. ఇలా ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. ప్రాణాలు పణంగా పెట్టి వాగు దాటే పరిస్థితి నెలకొంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ మా బ్రతుకులు మార్చే ప్రభుత్వాలు లేవు. ఉచితాలు కాదు ఇవ్వాల్సింది మా కష్టాలను తీర్చండని అడుగుతున్నామన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**చింతలపూడి, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** చింతలపూడి పట్టణం జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన మండల పార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ హాజరయ్యారు. ఎమ్మెల్యే అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాల్లో నాటు పడవులపై వెళ్లి పించన్లు పంపిణీ



**వి. ఆర్. పురం, సెప్టెంబర్2 (తెలుగురాష్ట్రం విలేకరి):** గోదావరి, శబరి నదుల వరదల కారణంగా మండలంలో సుమారు 50 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోవడంతో పెన్షన్ దారులు ఇబ్బంది పడకుండా వారి వద్దకే నాటు పడవలపై వెళ్లి అధికారులు పెన్షన్ అందజేశారు. మండల పరిషత్ అధికారి పి. ఇమ్మానుయేల్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు, మండల సచివాలయ సిబ్బంది వరద ప్రవాహాన్ని ఎదుర్కొని పునరావాస కేంద్రాలకు వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, అధికారులకు, సిబ్బందికి వీరు కృతజ్ఞతలు తెలియజేసారు.

## వైయస్సార్ కి ఘన నివాళులు



**టీ.నరసాపురం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** దివంగత మహా నేత, మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్ అని వైసీపీ నాయకులు కొనియాడారు. 16వ వర్ధంతి సందర్భంగా యువ నేత పెండ్యాల అభిషేక్ బాబు సారధ్యంలో బొర్రంపాలెం గ్రామంలో మెయిన్ సెంటర్ లో ఉన్న విగ్రహానికి పూల మాలలతో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఘన నివాళి అర్పించారు తదనంతరం అక్కడికి వచ్చిన వైయస్సార్ పార్టీ అభిమానులకు అల్పాహారాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ళ సర్వేశ్వరరావు, పల్లా రమేష్, తోట రమేష్, తోట గంగాధర్, రాజబోయిన రమేష్, నల్లమెల్లి శ్రీను, కలపర్తి శేఖర్, కొనకళ్ళ సత్యనారాయణ, జూలూరి చలపతిరావు, పొట్టేళ్ల ఏడుకొండలు, ఎల్లిన రాధాక్రిష్ణ, బైగాని సత్యనారాయణ, బత్తుల రమేష్, గుండె గంగయ్య, గుండె పాండురంగ, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# బత్తుల ఆధ్వర్యంలో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు



**కోరుకొండ, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి, జన సైనికులు వీర మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం వద్ద పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బత్తుల వెంకటలక్ష్మి కేక్ కట్ చేసి, జన సైనికులు, వీర మహిళలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కష్టపడి సంపాదించిన ధనాన్ని రైతులకు, ఆపదలో ఉన్న వారికి విరివిగా ఆర్థిక సహాయం చేసే మహోన్నత వ్యక్తి, రాజకీయాలలో అధికారం కాకుండా నీతి,నిబద్ధతతో పార్టీని ముందుకు నడిపిస్తున్న వ్యక్తిగా కొనియాడారు. రాష్ట్ర ప్రయోజనార్థం తనకు తాను తగ్గించుకొని, ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీను, మండల గౌరవ అధ్యక్షులు బదిరెడ్డి దొర, సొసైటీ అధ్యక్షులు బత్తుల గోపాలకృష్ణ, ముక్క రాంబాబు, జాజుల గణేష్, దొరబాబు, జన సైనికులు, వీర మహిళలు, పవన్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**ముమ్మిడివరం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేకరి):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు కొమ్మనపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు గంధం పల్లంరాజు , దాట్ల పృథ్వీరాజ్ జనసేన మండల అధ్యక్షుడు దూడల స్వామి కొమానపల్లి సెంటర్లో కేక్ కట్ చేసి అభిమానులు పంచారు. కోమానపల్లి హైస్కూల్ లో జన సైనికులు 25వేల రూపాయలతో సమకూర్చిన ఫర్నిచర్ నాయకులు చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందించారు. అ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కోటిపల్లి సూరి పండుకు గంధం పల్లంరాజు 5000 జన సైనికులు 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కుంచనపల్లి వెంకన్నబాబు, కుంచనపల్లి నారాయణ, పెనుమత్స కృష్ణ వర్మ, పొద్దోకు బాలు, మారెళ్ళ శ్రీను, కుంచనపల్లి హరి, కుంచనపల్లి సాయి, కర్రి రాజు, రంబాల రమణ, నక్కి రెడ్డి వెంకట్రావు, నక్కిరెడ్డి సాయి మణికంఠ, నవనాసి రాము, కూటమి నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 2(తెలుగురాష్ట్రం విలేఖరి):** ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. పట్టణం 10వ వార్డులో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, వార్డు కౌన్సిలర్ తెలగారపు జ్యోతి, ఇంటింటికీ వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 25వ తారీకు నుంచి రాష్ట్రంలో పండుగ వాతావరంలో స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీ జరుగుతుందన్నారు.. రేషన్ పంపిణీలో అక్రమాలు అరికట్టడానికి స్మార్ట్ కార్డులు అందుబాటులోకి ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని స్మార్ట్ కార్డ్స్ వల్ల ఉన్నతస్థాయిలో మానిటరింగ్ జరుగుతుందని కూటమి ప్రభుత్వంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వ కృషి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పౌరసరఫరాల మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన దృష్టి పెట్టడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే రోషన్ కుమార్ వెల్లడించారువెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి గుండె చప్పుడు వైయస్సార్



**వి ఆర్ పురం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలను మండలం లోని శ్రీరామగిరి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ పార్టీ స్థూపం వద్ద స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నాలారపు లక్ష్మణరావు,పీసా కమిటీ సభ్యులు వనం రామకృష్ణ, నాళ్లరపు అశోక్ మాట్లాడుతూ అమరజీవి డాక్టర్ వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను నిర్విరామంగా అమలు చేసి ఆంధ్ర ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేశారని, ప్రతి పేదోడి గుండెచప్పుడు తానే అయ్యారని గుర్తు చేశారు. 104,108 ఆరోగ్య పథకాలు వంటి గొప్ప కార్యాచరణలు ఎన్నో చేసారని, వితంతు, వృద్ధాప్య పింఛన్లు వంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టారని వారు మరొకసారి గుర్తు చేశారు. ఆయన ఆశయం కోసం మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాబోయే కాలంలో గ్రామ గ్రామాన విస్తరింప చేయాలని ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోడి చిరంజీవి, అనిల్ కుమార్, నాళ్లరపు వెంకటేష్, నాలారపు వినోద్, గోపికృష్ణ, వనం శ్రీహరి, మెంతుల నాగార్జునరావు, నాగరాజు, ఆత్మకూరి రామకృష్ణ, సత్యనారాయణ, నల్లారావు రాజేశ్వరి, పెట్టా నరసింహారావు, గడ్డం గోపాల రావు, వాదం రాంబాబు, నాళ్లరపు రాము, నల్లారపు బిందు, బాలజీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బాలికా సంరక్షణ పథకంపై ఫిర్యాదు



**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** కాతేరులో రెండో అంగన్వాడి సెంటర్ ను సిడిపిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌరీ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేట్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు ఆమెను కలుసుకుని కొత్త బాలిక సంరక్షణ పథకం 2005లో అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇద్దరు ఆడపిల్లలకు 60 వేల రూపాయలు, ఒక్క ఆడ పిల్లకు లక్ష రూపాయలు డిపాజిట్ చేసి, 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాత రావాల్సి ఉండగా ప్రభుత్వం ఇచ్చిన ఎల్ఐసి బాండ్లు మెచ్యూరిటీ సమయం దాటిపోయి రెండేళ్లు అవుతున్నా ఎలాంటి డబ్బులు అందలేదని పేర్కొన్నారు. ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సిడిపిఓ గౌరీ తెలియజేశారు. అంగన్వాడి సూపర్వైజర్ సింహాచలం, టీచర్, సరస్వతి, ఆయా పూర్ణిమ, బలగం కిరణ్, కండెల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సుతో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి-టీకే విశ్వేశ్వర్ రెడ్డి



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశ పెట్టడం వల్ల రాష్ట్రంలో నష్టపోతున్న కార్మికులను ఆదుకోవాని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆటో కార్మికులతో కలిసి తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నష్టపోతున్న ఆటో కార్మికులుకు ఒక ఆటోకి నెలకి 10 వేల రూపాయలు చొప్పున భృతి ఇవ్వవలసినదిగా రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం సూపరింటెండెంట్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఆశించదగ్గ విషయమే కానీ దానివల్ల నష్టపోతున్న ఆటో కార్మికులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు జేటి రామారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, స్టేట్ ప్రచార కమిటీ అధ్యక్షులు డాక్టర్ వడయార్, అఖిలపక్ష కమిటీ దేశరెడ్డి బలరామ నాయుడు, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ అధ్యక్షులు సాకా పుల్లారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి, జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్, కడియం మండల అధ్యక్షులు పి సత్యనారాయణరాజు, యు సత్తిబాబు, సిపిఐ టౌన్ సెక్రటరీ వి కొండలరావు, ఐఎఫియుకే. జోజి, డాక్టర్ యాల్ల వీరభద్రరావు, సిటీ ఎస్సీ సెల్ చైర్మన్ బత్తిని చందర్రావు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** జనసేన పార్టీని స్థాపించి పది సంవత్సరాల వ్యవధిలోనే ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్న పవన్ కళ్యాణ్ తన రాజకీయ యాత్రలో నిరంతరం ప్రజల సమస్యల కోసం పోరాడుతూ వచ్చారని స్థానిక 4వ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో జనసేన కన్వీనర్ మేకా ఈశ్వరయ్య,పట్టణ టి.డి.పి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు,బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర రావు,జడ్పీటిసి పోల్నాటి బాబ్జి, పెనుమర్తి రామకుమార్,సీనియర్ నాయకులు పరిమి సత్యనారాయణ,సాయిల సత్యనారాయణ,చెరుకూరి శ్రీధర్, గుమ్మడి ప్రసాద్,ఉక్కుర్తి సీతారాం,చింతల నాని, కోనేటి చంటి, గెడా సుబ్రహ్మణ్యం,కంఠమనేని సూర్యనారాయణ, దుర్గేష్,గద్దె జశ్వంత్,దోసూరు సుబ్బారావు,ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా.పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# రంగస్థల కళాకారులకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**టీ.నర్సాపురం, ఆగస్టు 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** రంగస్థలం కళాకారులకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని జానపద కళాకారుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ ఆర్ కృష్ణ బాబు, సీనియర్ బుర్రకథ కళాకారుడు వీరమల్ల సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయం కోసం రంగస్థలం కళాకారులు ప్రచారం ద్వారా ఎంతో కృషి చేశారని, 2014 నుండి 2019 వరకు నాటి ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం జన్మభూమి గ్రామదర్శిని నగర దర్శని తదితర వేదికలపై కళారూపాల ద్వారా సంక్షేమ పథకాలు పై ప్రజలకు అవగాహన కల్పించింది కళాకారులేనని అన్నారు. ప్రభుత్వానికి వెన్నంటి ఉండే రంగస్థలం కళాకారులందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఎల్ ఆర్ కృష్ణ బాబు వీరమల్ల సత్యనారాయణ ప్రభుత్వ పెద్దలను కోరారు.

# రాష్ట్ర అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర

### -నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాస్



**ఆలమూరు, సెప్టెంబరు2 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జనసేన నాయకులు వీర మహిళలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న పవన్ కళ్యాణ్ మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలన్నారు. నేడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాష్ట్రంలో పండగ వాతావరణాన్ని తలపించే విధంగా వేడుకలు జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జై పవన్ కళ్యాణ్... జై జనసేన... జై బండారు.. అంటూ నినాదాలు చేస్తూ కేరింతల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసి స్వీట్స్ అందించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**టీ. నర్సాపురం, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** జనసేన పార్టీ అధ్యక్షులు ఆడప నాగరాజు ఆధ్వర్యంలో శివాలయంలో డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ మండల కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాలేటి సత్తిబాబు,చింతలపూడి నవీన్,దాసరి నాని,కంపసాటి రమేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండె చప్పుడు వైఎస్ఆర్



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** అభివృద్ధి, సంక్షేమం దిశగా నాడు వై ఎస్ ఆర్ పాలన సాగిందనని పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని పేదవాడి గుండెచప్పుడై రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైసీపీ నాయకులు కొల్లూరిరాంబాబు కొనియాడారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని జీమండల పరిధిలోని దర్భ గూడెం లక్ష్మీపురం గ్రామాలలో వైఎస్ఆర్ విగ్రహాలకు వైసీపీ నాయకులు అభిమానులు మహిళలు కార్యకర్తల సమక్షంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మానవతా మూర్తి మదర్ థెరీసా విగ్రహానికి మరియు భారత మాజీ ఉప ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహాలకు కొల్లూరి రాంబాబు సర్పంచ్ సున్నం ఉషారాణి, ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, తాటియాకుల గూడెం ఎంపీటీసీ సున్నం సురేష్ వార్డు మెంబర్లు కుమ్మరపల్లి ప్రకాశం, పొంగులేటి సత్యవతి, వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి గుడెల్లి రవి, చాలా సీతారాముడు, గుర్రాల సురేష్, డాక్టర్ చక్రవర్తి, గుర్రాల వేణు, యర్రమల సత్యనారాయణ, దాసరి బద్రి, పోతియ్య, పౌలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలు బోగోలు..



**తెలుగు రాష్ట్ర ప్రతినిధి, ఏలూరు జిల్లా, సెప్టెంబర్ 2,**

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం బోగోలు పడమట వీధి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాలు గత ఆరు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఈరోజు సోమవారం ఏలూరు కళాదీపిక అకాడమి పార్వతి రామచంద్రన్ వారి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీ రామచంద్రన్ ని వారి శిష్య బృందాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు,గ్రామస్తులు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి బోగోలు మరియు చుట్టుప్రక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో వచ్చి కూచిపూడి నృత్యాన్ని తిలకించి చిన్నారులను అభినందించారు.

# కొయ్యలగూడెంలో రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



**తెలుగు రాష్ట్రం ప్రతినిధి, ఏలూరు న్యూస్ సెప్టెంబర్ 2,**

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం పట్టణంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకను టౌన్ పార్టీ అధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిమండల స్థాయి గ్రామస్థాయి వివిధ రకాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో ఘనంగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలు శ్రేణులు అభిమానులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీకార్యదర్శి పొన్న రామచంద్ర రావు , డీసీసీ కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దుకూరి బుచ్చిరాజు జిల్లా ఉపాధ్యక్షులు కే రాజారత్నం మండల పార్టీ అధ్యక్షులు దారం సత్తిరాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పాలి శ్రీనివాస్ సీనియర్ పార్టీ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ వెంకటేష్ కన్నాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు ముప్పిడి కనిష్ట కుమార్ గ్రామ కమిటీ కార్యదర్శి ముప్పిడి శ్రీను మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

# ఎస్. యానాం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం: సెప్టెంబర్ 02(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఎస్. యానాం జెనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ వేడుకల్లో జెనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు కొట్టిపల్లి రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు,ఉప్పలగుప్తం మండల నీటి సంఘం డీసీ చైర్మన్ దంగేటి వెంకటరెడ్డి నాయుడు(చిట్టిబాబు) తెలుగుదేశం పార్టీ నాయకులు అయితాబత్తుల రాజశేఖర్,మాజీ ఎంపీటీసీ ఉల్లిశెట్టి దొరబాబు,మేకల శ్రీనివాసరావు, చీకట్ల శ్రీను, మేకల నానాజీ, పలచోళ్ళ రంగారావు, అంగాని సత్తిబాబు, పళ్ళుప్రోలు పోతురాజు, జనసేన నాయకులు లంకె వెంకట్రావు, జనసేన నాయకులు, యువత, కార్యకర్తలు తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు



# ఏలూరు నగరంలోని తమ్మిలేరు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ



**ఏలూరు, సెప్టెంబర్ 2 తెలుగు రాష్ట్ర ప్రతినిధి:**

తమ్మిలేరు వరద దృష్ట్యా ఏలూరు రూరల్ ,అర్బన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ లు ఇతర సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. నగరంలోని తమ్మిలేరు నదీపరివాహక ప్రాంతమైన శనివారపుపేట కాజ్ వే, బాలయోగి వంతెన, తంగెళ్ళమూడి. వంతెన తదితర ప్రాంతాల్లో పర్యటించారు.తమ్మిలేరు వరద మూలంగా సంబంధిత పరివాహక ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, తమ్మిలేరు వెంట ఉన్న గట్టుల యొక్క పటిష్టతను గురించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను వారు ప్రత్యక్షంగా తెలుసుకొనీ అధికారులకు పలు ఆదేశాలు సూచనలను జారీచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తమ్మిలేరు, ఎర్రకాల్వ, గోదావరి తీర ప్రాంతాలకు, కొల్లేరు వరద ప్రభావానికి గురయ్యాయని, వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో గత మూడు రోజుల నుండి 89 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నాగిరెడ్డిగూడెం వద్ద నీటిని విడుదల చేయడంతో తమ్మిలేరు పొంగి ప్రవహిస్తున్నదన్నారు. జిల్లాలో తమ్మిలేరు వరద కారణంగా చింతలపూడి, లింగపాలెం,పెదవేగి, చాట్రాయి, ముసునూరు మండలాలలోని గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఎర్రకాల్వ వరద కారణంగా జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం లో వరద పరిస్థితులు ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని డివిజన్ కేంద్రాలలో లైఫ్ జాకెట్లు, రోప్ లు వంటివి సిద్ధం చేయడం జరిగిందని, ప్రజలెవ్వరూ వరద ఉధృతి పరిస్థితులకు వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొల్లేరు లంక గ్రామాలలో బోట్లలో ప్రయాణించవద్దని, ఈ విషయాన్నీ ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు టాంటాం ద్వారా తెలియజేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భద్రాచలం వద్ద గోదావరి వరద నీటి మట్టం రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరి, తగ్గుముఖం పట్టి, ప్రస్తుతం 41 అడుగుల వద్ద ఉందన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతంలోని ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు, పాలు అందిస్తున్నామన్నారు. జిల్లాలో వరద పరిస్థితులు తగ్గుముఖం పెట్టేవరకు ప్రజలు, అధికారులు అప్రమత్తంతో ఉండాలని కలెక్టర్ చెప్పారు. గతం లాగా వరద వస్తే అందుకు తగిన విధంగా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. గట్ల పటిష్టతను పరిశీలించి బలహీనమైన చోట్ల అవసరమైన ఇసుక బస్తాలు, తదితర సామాగ్రితో పటిష్టం చేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో ఎక్కడైనా వరద ప్రవాహానికి గండి కొట్టవలసిన పరిస్థితి ఉంటే అందుకు అవసరమైన ప్రొక్లైనర్ ముందుగానే అందుబాటు లోకి తెచ్చుకోవాలని, ముంపు ప్రమాదం ఏర్పడే వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. .అదేవిధంగా ఆటో ద్వారా మైక్ ద్వారా కూడా సమాచారం ముందుగానే తెలియజేయాలన్నారు. గతంలో తమ్మిలేరు వరదలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని తెలిపారు. తమ్మిలేరు రిజర్వాయర్ లో నీటిసామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తమ్మిలేరు కాలువకు సంబంధించి ఏలూరులో నాలుగు పాయింట్లు వద్ద సంబంధిత అధికారులు 24 గంటలు పర్యవేక్షణలో ఉండి, ప్రజలెవ్వరూ వరదనీటిలో దాటకుండా చూడాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి ముందుగానే హెచ్చరికలను జారీచేయవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఇరిగేషన్ ఇంజనీర్లు తో పాటు నగరపాలక సంస్థ ఇంజనీర్లను ఆయా 4 పాయింట్లు లో సిబ్బందిని పర్యవేక్షణకు ఉంచాలన్నారు. సంబంధిత అధికారులు పేర్లు,ఫోన్ నెంబర్ల తో సహా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వరద ప్రభావం దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ కెపీఎస్ కిషోర్ మాట్లాడుతూ నాగిరెడ్డి గూడెం వద్ద తమ్మిలేరు వరద నీటి విడుదల ఎపటికప్పుడు రెవెన్యూ పోలీసు అధికారులతో పాటు ప్రజలకు సమాచారం ఇవ్వాలన్నారు. అదేసమయంలో ఆటో ద్వారా మైక్ లో వరద ప్రమాద హెచ్చరికలను ఆయా ప్రాంత వాసులకు తెలీజేయాలన్నారు.తమ్మిలేరు వరదకు సంబంధించి గతంలో సంభవించిన వరదలు, నీటి ప్రవాహాన్ని నిరోధించేందుకు గండ్లు ఏ ప్రాంతంలో చేసింది తదితర వివరాలను ఆయన ఆరా తీశారు.వీరి వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డిఎస్పీ శ్రవణకుమార్,ఇరిగేషన్ ఎస్ఈ సి హెచ్ దేవప్రకాష్,,నగరపాలక సంస్థ కమీషనరు భానుప్రతాప్, ఏలూరు తహాశీల్దారు గాయత్రి తదితరులున్నారు.

# అరుదైన వ్యక్తిత్వం, అపరిమితమైన ప్రజాభిమానం పవన్ కళ్యాణ్ సొంతం..

## -యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి. -ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు...-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యనందరావు....



**తెలుగు రాష్ట్రం ప్రతినిధి సెప్టెంబర్ 2,**

సినిమా నటునిగా ప్రస్థానం ప్రారంభించి, యువతను తన పేరుతోనే ఉర్రూతలూగించి, ఎన్నో సేవా కార్యక్రమాలతో అరుదైన వ్యక్తిత్వంతో అంతులేని ప్రజాభిమానం సొంతం చేసుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొత్తపేటలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మొక్కలను పంపిణీ చేశారు.కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు భోజనాలు పంపిణీ చేశారు. కొత్తపేట పంచాయతీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా పారిశుధ్య కార్మికులకు భోజనాలు వడ్డించారు. పలు సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసిన అభిమానులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను, మహిళలను, యువతను ప్రభావితం చేసేలా పవన్ కళ్యాణ్ గొప్ప నటుడుగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఎన్డీఏ కూటమిలో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. ప్రతి సంక్షేమ పథకం, అభివృద్ధి కార్యక్రమం ప్రజలకు ఉపయోగపడేలా డిజైన్ చేసి అమలుపరుస్తున్నామని తెలిపారు. తన అభిమానులను సేవాగుణం వైపు నడిపించిన పవన్ కళ్యాణ్ ఉన్నతత్వాన్ని ఎమ్మెల్యే బండారు కీర్తించారు. ఇంతటి మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ అభిమానులను ఆయన ప్రశంసించారు.పవన్ కళ్యాణ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బాటలో నడిచి మరిన్ని సేవాకార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలవాలని ఆయన అన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారం..

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు





**( బాపట్ల జిల్లా న్యూస్ 01, తెలుగు రాష్ట్రం ప్రతినిధి )**

బాపట్ల మున్సిపాలిటిలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. మున్సిపాలిటిలోని కాలనీలలో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులను వెంబడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేతెత్తుతున్నారు. రాత్రి సమయాలలో సైతం రోడ్లపైకి వచ్చి నడుచుకుంటూ వేళ్లే వారిపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటిలో గతంలో చిన్నారులు కుక్కల భారీన పడి గాయాల పాలైన మున్సిపల్ అధికారలు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు

### నామమాత్రంగా చర్యలు..

మున్సిపాలిటిలో వీధి కుక్కల నిర్మూలనకు అధికారుల చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. నిత్యం ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందిన మున్సిపల్ అధికారులు మాత్రం వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడలేకపోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎప్పుడో ఒక్కసారి వీధి కుక్కలను పట్టుకోని పోయి అనంతరం చేతులు దులుపుకోవడం మున్సిపల్ అధికారుల వంతుగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీధి కుక్కల స్వైర విహారంపై స్పందించి నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరతున్నారు.

### వీధి కుక్కలతో ప్రమాదం..



మున్సిపాలిటిలో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగింది. గతంలో పలు కాలనీలలో చిన్నారులపై వీధి కుక్కలు దాడులు చేసి గాయాలు చేసిన సంఘటనలు మున్సిపాలిటీలో అనేకం ఉన్నాయి. మరోమారు పెద్ద ప్రమాదం చోటు చేసుకోక ముందే మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కలను బెడద నుంచి ప్రజలను విముక్తులను చేయాలని విజయలక్ష్మి పురం నివాసి కత్తి రాజు కోరారు.

# హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు



'ఐక్యరాజ్య సమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా బాలీవుడ్ నటి కృతిసనన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆమె మాట్లాడారు. 'సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్ద కార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షఉటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలి' అని కృతిసనన్ అన్నారు. ఇంకా ఆమె సమాజంలో పేరుకుపోయిన పితృస్వామ్యం గురించి కూడా మాట్లాడారు. 'మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు మా అమ్మ ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చింది. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాల'ని అన్నారు.

# హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి



వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో ఓ సినిమా రాబోతుందన్నది తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి, శ్రద్ధ శ్రీనాథ్, నేహా శెట్టి, శ్రీనిధి శెట్టితో పాటు పలువురు హీరోయిన్స్ పేర్లు వినిపించాయి. తాజాగా యూనిట్ నుండి అందిన సమాచారం ప్రకారం ఈ సినిమాలో వెంకీ సరసన కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఫిక్స్ చేశారని తెలుస్తోంది. హారిక హాసిని బ్యానర్‌పై సూర్యదేవర చినబాబు నిర్మిస్తున్న ఈ సినిమాకు 'వెంకట రమణ కే/ఆఫ్ ఆనంద నిలయం'తో పాటు 'అలివేలు వెంకటరత్నం' అనే టైటిల్స్ పరిశీలిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో ఈ సినిమా రెగ్యులర్ షఉటింగ్‌ను స్టార్ట్ చేయబోతున్నట్టు సమాచారం.




# మట్టి కుస్తీ 2' సిద్ధమవుతోంది

తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. 'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహిం చిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహిస్తున్నారు. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్' తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# బర్త్ డే విషెస్‌తో 'ఓజీ' తాజా గ్లింప్స్

పవన్ కల్యాణ్ హీరోగా, సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఓజీ'. డి.వి.వి దానయ్య భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రియాంకా మోహన్ కథానాయిక, ఇమ్రాన్ హాస్మీ, శ్రియారెడ్డి, అర్జున్ దాస్ కీలక పాత్రధారులు. మంగళవారం పవన్ పుట్టినరోజు సందర్భంగా 'ఓజీ' నుంచి తాజాగా గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో విలన్ ఓజీకి పుట్టినరోజు చెబుతున్నట్లుగా గ్లింప్స్ క్రియేట్ చేశారు. 'డియర్ ఓజీ.. నిన్ను కలవాలని.. నీతో మాట్లాడాలని.. నిన్ను చంపాలని.. ఎదురుచూస్తున్నా.. నీ ఓమీ.. హ్యాపీ బర్త్‌డే ఓజీ' అంటూ విలన్ చెప్పిన డైలాగ్‌లతో ఈ గ్లింప్స్ కట్ చేశారు. ఈ చిత్రం ఈ నెల 25న విడుదలకానుంది.






# 4 నుంచి ఓటీటీలో 'కన్నప్ప'

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన 'కన్నప్ప' చిత్రం సెప్టెంబరు 4 నుండి ఓటీటీలో స్ట్రీమింగ్‌కానుంది. ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైనట్లు తెలుపుతూ విష్ణు ట్విట్టర్‌లో ఓ వీడియో షేర్ చేశారు. ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రైజ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ సినిమాలో ప్రభాస్, మోహన్ లాల్, అక్షరు కుమార్, కాజల్ అగర్వాల్, మోహన్ బాబు వంటి స్టార్స్ కీలక పాత్రలో కనిపించారు. ఈ చిత్రానికి ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. అవా ఎంటర్‌టైన్ మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై డాక్టర్ మోహన్‌బాబు భారీ బడ్జెట్‌తో నిర్మించారు.

## మహిళల వన్డే ప్రపంచకప్
# ప్రైజ్‌మనీ భారీగా పెంపు
## విజేతకు రూ. 39కోట్ల నజరానా



దుబాయ్ : ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్ ప్రైజ్ మనీ భారీ పెంపుదల చేశారు. ఈనెల 30నుంచి భారత్-శ్రీలంక వేదికలుగా జరిగే ఐసిసి వన్డే మహిళల వన్డే ప్రైజ్‌మనీని రికార్డు స్థాయిలో పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. 2025 మహిళల వన్డే ప్రపంచకప్ కోసం మొత్తం రూ. 122కోట్లు(13.88 మిలియన్ డాలర్ల) ప్రైజ్‌మనీని కేటాయిస్తున్నట్లు ఐసిసి సోమవారం ప్రకటించింది. 2022లో న్యూజిలాండ్‌లో జరిగిన టోర్నీకి కేటాయించిన 3.5 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది దాదాపు 297 శాతం అధికం. ఈ కొత్త ప్రైజ్‌మనీ ప్రకారం, టోర్నీలో విజేతగా నిలిచే జట్టుకు దాదాపు రూ. 39 కోట్లు (4.48 మిలియన్ డాలర్లు) అందుతాయి. ఇది 2022 విజేత ఆస్ట్రేలియా అందుకున్న దానికంటే 239 శాతం ఎక్కువ. ఇక రన్నరప్‌గా నిలిచే జట్టుకు దాదాపు రూ. 19 కోట్లు (2.24 మిలియన్ డాలర్లు) లభిస్తాయి. సెమీఫైనల్‌లో ఓడిన జట్లకు కూడా చెరో దాదాపు రూ. 9 కోట్లు (1.12 మిలియన్ డాలర్లు) ఇవ్వనున్నారు. గ్రూప్ దశలో పాల్గొన్న ప్రతి జట్టుకు కనీసం సుమారు రూ. 2కోట్లు (2,50,000 డాలర్లు) గ్యారెంటీ మనీగా లభిస్తాయి. గ్రూప్ దశలో గెలిచిన ప్రతి మ్యాచ్‌కు దాదాపు రూ. 30లక్షలు (34,314 డాలర్లు) అందజేస్తారు. ఈ చారిత్రక నిర్ణయంపై ఐసీసీ ఛైర్మన్ జై షా స్పందిస్తూ, "మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఒక చారిత్రక మైలురాయి. ప్రైజ్‌మనీని నాలుగు రెట్లు పెంచడం ద్వారా మహిళల క్రికెట్ దీర్ఘకాలిక అభివృద్ధికి మా నిబద్ధతను స్పష్టం చేస్తున్నాం. మహిళా క్రికెటర్లు ఈ క్రీడను వత్తిగా ఎంచుకుంటే పురుషులతో సమానంగా గౌరవం పొందుతారని తెలియజెప్పడమే మా ఉద్దేశం" అని ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 30న గౌహతిలోని ఎసిఎ స్టేడియంలో భారత్, శ్రీలంక మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. నవంబర్ 2న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

## 2026 ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు
# భారత్ ఆతిథ్యం




పారిస్ : 2026 బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. 2026 ఆగస్టులో న్యూఢిల్లీ వేదికగా ఈ టోర్నీ జరగనున్నట్లు బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్(బిడబ్ల్యుఎఫ్) సోమవారం ప్రకటించింది. దీంతో 17ఏళ్ల తర్వాత భారత్ వేదికగా మరోసారి అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు జరగనున్నాయి. 2009లో హైదరాబాద్ వేదికగా తొలిసారి బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. 2025 బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఫ్రాన్స్ వేదికగా ఆదివారంతో ముగియడంతో తర్వాత టోర్నమెంట్ ఆతిథ్య హక్కుల ప్రకటనను నిర్వాహకులు వెల్లడించాయి. ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కడంతో భారత బ్యాడ్మింటన్ సమాఖ్య(బారు) అధ్యక్షులు మిశ్రా బిడబ్ల్యుఎఫ్ నిర్వాహకులకు ట్విటర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్లో పివి సింధు ఓటమిపాలై తృటిలో కాంస్య పతకాన్ని చేజార్చుకోగా.. పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జంట సెమీస్‌లో ఓటమిపాలైనా.. కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే. 2025 బిడబ్ల్యుఎఫ్ పురుషుల సింగిల్స్‌లో స్వర్ణ పతకాన్ని షీ-యూకీ(చైనా), విదిత్ శరణ్(మలేషియా) రజత పతకాన్ని, ఆంటోన్సేన్(డెన్మార్క్), విక్టర్ లీ(కెనడా) కాంస్య పతకాన్ని చేజిక్కించుకున్నారు. మహిళల సింగిల్స్‌లో బంగారు పతకాన్ని యమగుచి(జపాన్), చెన్ యుఫీ(చైనా) రజత పతకాన్ని సాధించగా.. అన్-సే యంగ్(కొరియా), వార్దానీ(ఇండోనేషియా) కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.

## టీమిండియా స్పాన్సర్ షిప్ కోసం
# బీసీసీఐ టెండర్లకు ఆహ్వానం

టీమిండియా జెర్సీ స్పాన్సర్‌షిప్ డ్రీమ్ 11 తప్పుకొన్న సంగతి తెలిసిందే. దీంతో ఆసియాకప్ టోర్నీలో ప్రధాన స్పాన్సర్‌షిప్ లేకుండానే భారత జట్టు ఆడనుంది. అయితే ఈ ఏడాది ఆక్టోబర్‌లో వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్ సమయానికి మాత్రం టీమిండియాకు కొత్త స్పాన్సర్‌ను బీసీసీఐ తీసుకురానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం టీమిండియా స్పాన్సర్ షిప్ కోసం భారత క్రికెట్ బోర్డు టెండర్లను అహ్వానించింది. ఇందుకోసం ఆసక్తి ఉన్న కంపెనీలు సెప్టెంబర్ 16 లోపు తమ ధరఖాస్తు చేసుకోవాలని బీసీసీఐ డెడ్‌లైన్ విధించింది. స్పాన్సర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకునే కంపెనీలకు మార్గదర్శకాలు ఇవే.. బిడ్డింగ్‌లో పాల్గొనే కంపెనీలు ఐఈఓఐ కింద రూ. 5,90,000(నాన్ రిఫండ్‌బుల్) ధరఖాస్తు రుసుము చెల్లించాలి. అథ్లెటిజర్, స్పోర్ట్స్‌వేర్ తయారీదారులు ధరఖాస్తు చేయకూడదు. బ్యాంకులు, ఆర్థిక సేవలను అందించే సంస్థలు, బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీలకు అవకాశం లేదు. శీతల పానీయాలు తాయారు చేసే కంపెనీలకూ ఛాన్స్ లేదు. కంపెనీలు ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, గాంబ్లింగ్‌తో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఎలాంటి సంబంధం కలిగి ఉండకూడదు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025కు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లఘించకూడదు. క్రిప్టో ట్రేడింగ్, క్రిప్టో ఎక్ఛేంజ్, క్రిప్టో టోకెన్స్‌కు సంబంధించిన వ్యాపార కార్యకలాపాల్లో భాగస్వామ్యం ఉండకూడదు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339